క్లుప్తంగా

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



లింగాలఘణపురం: సీఎం కేసీఆర్ కల్లుగీత కార్మికులకు రైతు బీమా మాదిరిగా గీతన్న తక్షణ బీమాను అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయంపై మండల కేంద్రంలోని గీత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం అధ్యక్షుడు బోయిని మల్లేశం, నాయకులు ఉప్పలయ్య, చంద్రయ్య, ఎడ్ల రాజు, ఆంజనేయులు, నర్సింహ్మలు, శ్రీనివాసు, యాకయ్య, వసంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

14న హనుమాన్ శోభాయాత్ర



స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 14న డివిజన్ కేంద్రంలో నిర్వహించనున్న శ్రీహనుమాన్ శోభాయాత్రకు సంబంధించిన కరపత్రాలను హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురుస్వాములు ముగ్దుంపురం కిషోర్, ఇల్లందుల ప్రతాప్, రాజేందర్ మాట్లాడారు. ఈనెల 14న హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక ఘన్‌పూర్ హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు. అభయాంజనేయస్వామి దేవాలయం నుంచి శివునిపల్లి వివేకానంద చౌరస్తా వరకు శోభాయాత్ర ఉంటుందన్నారు. అనంతరం 3వేల మందికి అన్నదానం కార్యక్రమం ఉందన్నారు. హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పరిహారం అందించాలి

లింగాలఘణపురం: వడగళ్లు, ఈదురు గాలులతో కూడిన వర్షంతో నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ దూసరి విజయ్ డిమాండ్ చేశారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాగం బాలరాజు, ఓబీసీ నాయకులు సతీష్, రాజేశ్, భానుచందర్, రాజు, కరుణాకర్ పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



బచ్చన్నపేట : మండలంలోని బండనాగారంలో శాలివాహన, కట్కూర్‌లో గౌడ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ పండుగ ఉత్సవాల్లో పలువురు నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం ఆలయాల వద్ద బైండ్ల వారు మేక పిల్లను గావుపట్టి ఆలయంపై, పలువురు ఇండ్లపై సరుగు వేశారు. బంధువులు రాకతో గ్రామాలు కిటకిటలాడాయి. కార్యక్రమంలో సర్పంచ్‌లు శివరాత్రి కవిత, ముసిని సునీత, ఉప సర్పంచ్‌లు బత్తిని రాజలింగం, ఓరుగంటి శ్రీనివాస్, నాయకులు ఇజ్జగిరి రాములు, సత్తయ్య, నరేష్, తిరుపతి, ఎల్లయ్య, వీరాగౌడ్, రాజు, శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు.

పుస్తెమట్టెలు అందజేత



దేవరుప్పుల: మండలంలోని చిన్నమడూర్‌కు చెందిన కోల యాదలక్ష్మి–ఉప్పలయ్య దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి గ్రామానికి చెందిన యువనాయకుడు బబ్బురి శ్రీకాంత్ బుధవారం పుస్తెమట్టెలు అందజేశారు. పేదింటి ఆడబిడ్డలకు సహాయ సహకారాలు అందజేస్తుండడంతో పలువురు అభినందించారు. ఆయన వెంట నాయకులు ఉమేష్, అర్జున్, అశోక్, సమ్మి, అంజి, రంజిత్, మధు, ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

తొర్రూరు రూరల్: గుండెపోటుతో మృతి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు జాటోతు రాంకోటి కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని అమర్‌సింగ్‌ను సందర్శించిన మంత్రి ఎర్రబెల్లి జాటోతు రాంకోటి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, డాక్టర్ సోమేశ్వర్‌రావు, సర్పంచ్‌లు లింగన్నగౌడ్, సురేష్, ఎంపీటీసీ సుజాత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

‘డబుల్’ సభ రసాభాస

- కొత్తపల్లిలో డ్రా పద్ధతిన రెండు పడక గదుల లబ్ధిదారుల ఎంపిక
- అవినీతికి పాల్పడ్డారంటూ పలువురి ఆరోపణ



మాట్లాడుతున్న తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని కొత్తపల్లిలో దాదాపు రెండేళ్ల క్రితం నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం బుధవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా జరిగింది. ఎట్టకేలకు గ్రామస్తుల వాగ్వాదాలు, నిరాకరణల మధ్య రెవెన్యూ అధికారులు డ్రా పద్ధతిన లబ్ధిదారుల ఎంపిక చేయడంతో అధికారులు, ప్రతినిధులు కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని ఇళ్లు రాని బాధితులు ఆరోపించారు. కొత్తపల్లిలో దాదాపు రెండేళ్ల క్రితం ఇళ్ల నిర్మాణం చేపట్టగా ఇంతవరకూ లబ్ధిదారుల ఎంపిక చేయకపోవడంతో ఇండ్లు లేని బాధితులు పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగారు. అయితే ఇటీవల తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు గ్రామంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల కోసం సర్వే నిర్వహించారు. గ్రామంలో 30 ఇళ్లు ఉండగా మొత్తంగా 210 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికీ మూడుసార్లు గ్రామసభలు నిర్వహించి అధికారులు ఫిల్టర్ చేయగా చివరికి 38 మంది ఇండ్లు లేని వారి జాబితాను తయారు చేశారు.

డ్రా పద్ధతిలో ఎంపిక

గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామ సభకు తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొత్తం ఇళ్లు 30 ఉండటం , చివరి జాబితా 38 మంది ఉండటంతో డ్రా పద్ధతిన ఎంపిక చేయాలని అధికారులు నిర్ణయించారు. అయితే ఇందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరాకరించారు. డ్రా పద్ధతి తప్ప వేరే మార్గం లేదని తహసీల్దార్ నచ్చచెప్పినా వినకుండా ప్రజలు తహసీల్దార్‌తో వాగ్వాదానికి దిగారు. సీఐ రాఘవేందర్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని ప్రజలను వారించారు. చివరకు డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. ఇళ్లు రాని వారు బాధపడవద్దని, గ్రామంలోని బీసీ కాలనీలోని ప్లాట్ల పంపిణీలో బాధితులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవిందు ఆనందం, ఎంపీటీసీ బెల్లపు వెంకటస్వామి, ఉపసర్పంచ్ ముక్కెర మహేందర్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్‌రెడ్డి, జోగు లింగస్వామి, బూరు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

లంచాలు ఇచ్చిన వారికే..

డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని, లంచాలు ఇచ్చిన వారినే లబ్ధిదారులను ఎంపిక చేశారని బాధితులు దార మాటీనా, రేఖ, సమ్మక్క, రామచంద్రు, రాజ్‌కుమార్ తదితరులు ఆరోపించారు. మొదటి, రెండో గ్రామసభల్లో అధికారులు చదివిన జాబితాలో తమపేర్లు ఉన్నాయని, ఫైనల్ జాబితాలో తమ పేర్లు లేకుండా చేశారని ఆవేదన చెందారు. లంచాలు ఇచ్చిన వారికి ఇళ్లు ఇచ్చి అర్హులైన పేదలకు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి



మండల సభలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగిరెడ్డి

పాలకుర్తి టౌన్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని ఎంపీపీ నల్లా నాగిరెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామీణ సమస్యలపై లేవనెత్తిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు చెప్పారు. లక్ష్మీనారాయణపురం ఎంపీటీసీ బెల్లి సోమయ్య ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది లేకపోవడంతో గర్భిణులు ప్రసూతి కోసం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తున్నట్లు సభ దృష్టికి తీసుకొచ్చారు. విస్నూరు ఎంపీటీసీ మాటూరి యాకయ్య ఫైలేరియా వ్యాధికి సంబంధించిన మందులు ఇవ్వడం లేదని సభలో పేర్కొన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మల్లీశ్వరి, తాహేరాలతో పాటు పలు శాఖల అధికారులు నివేదికలు వివరించారు. అనంతరం ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రసవాల సంఖ్యను పెంచి సేవలు అందించాలన్నారు. ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీఓ అశోక్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

పంటల మార్పిడితో భూసారం పెంపు



సదస్సులో మాట్లాడుతున్న సత్యనారాయణ

తరిగొప్పుల: భూమిలో ఒకేరకమైన పంటలు సాగు చేయడం ద్వారా వాతావరణ మార్పులు సంభవించినప్పుడు, తెగుళ్లు, క్రిమికీటకాలతో పంటలకు నష్టం వాటిల్లుతుందని, పంటల మార్పిడితో భూసారం పెరుగుతుందని లోడీ సాంఘిక సేవా స్థంస్థ ప్రాజెక్టు మండల కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ సూచించారు. సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో సంస్థ డైరెక్టర్ విజపాల్‌రెడ్డి ఆదేశానుసారం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి అధ్యక్షతన అంతరపంటల సాగుపై బుధవారం మండలంలోని పలు గిరిజనతండాల్లో అవగాహన కల్పించారు. అంతర పంటలుగా మొక్కజొన్నలో కందులు, పత్తిలో కందులు, పెసర్లు, మినుములు, బొబ్బర్లు కోంద్రకు ఒకరకమైన విత్తనాల చొప్పున వేసుకున్నట్లయితే ఒక పంట నష్టపోయినా మరొక పంటకు దిగుబడి వస్తుందన్నారు. వీటిని సేంద్రియ పద్ధతిలో సాగుచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ సిబ్బంది కనకం రవీందర్, భూక్య బిచ్చ, ముడావత్ తిరుమల, పిల్లి రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి కల్యాణ మహోత్సవం



నర్మెట : కానుకలు సమర్పిస్తున్న దశమంతరెడ్డి



జనగామ రూరల్ : బోనం ఎత్తుకున్న ఎంపీపీ

నర్మెట: మండలంలోని వెల్దండలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి కల్యాణమహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు అరుట్ల దశమంతరెడ్డి, ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, నియోజకవర్గ కన్వీనర్ బల్లా శ్రీనివాస్‌లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు, భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్, జిల్లా, మండల నాయకులు షాతెల్లి రాజు, అరవింద్, అవినాష్, నిమ్మ మహేందర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, కిరణ్, రాజు, సంపత్, పాల్గొన్నారు.

జనగామ రూరల్: మండలంలోని శామీర్‌పేటలో బుధవారం పెద్దమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు ముందుగా అమ్మవారికి బోనం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేకల కళింగరాజు బోనం ఎత్తుకుని పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ నాయకుడు నిమ్మల స్వామి, కులపెద్దలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రఘునాథపల్లి: కడుపునొప్పి, ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఖిలాషాపూర్‌కు చెందిన శాగ శ్రీనివాస్ (32) మృతదేహాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, సంఘం నాయకులతో కలిసి బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. సంఘం నాయకులు తాదూరి సత్తయ్య, యాదగిరి, పెద్ద యాదగిరి, రాజు ఉన్నారు.

బహుజన రాజ్యస్థాపనకు ఉద్యమించాలి



దేవరుప్పుల: బడుగుల రాజ్యస్థాపనకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల నాయకులు ఏడెల్లి రాము అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ భరోసా సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అవశ్యకత తెలిపి పార్లమెంట్‌లో అనుకూలంగా మాట్లాడి సహకరించిన మాయావతి గొప్పస్ఫూర్తినిచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఎస్పీని గెలిపించాలని అన్నారు. మే 7న సరూర్‌నగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని లక్షలాదిమంది తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నితిన్, అనిల్, రాకేష్, వినయ్, సందీప్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన పూజలు ప్రారంభం



రఘునాథపల్లి : విజయదుర్గాదేవి ఆలయం వద్ద పూజలు చేస్తున్న సర్పంచ్ దంపతులు

దేవరుప్పుల: మండలం కేంద్రంలోని బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనతో పాటు దుర్గామాత ఉత్సవాలను పుస్కరించుకొని బుధవారం ప్రత్యేక అభిషేక పూజలు, జలాధి అభిషేకాలు నిర్వహించారు. ఉప్పల రమేష్ శర్మ, పెద్దపురం వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల బృందం జీపీ వద్ద ప్రత్యేక హోమం చేశారు. అనంతరం గ్రామ పరిధిలో గంగాదేవి, కంఠమహేశ్వర, ముత్యాలమ్మ, రేణుక ఎల్లమ్మ, పోచమ్మ, ఆంజనేయుస్వామి తదితర ఆలయాల్లో జలాధివాసం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈదునూరి రమాదేవి నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ దాశరథి, ఎంపీటీసీ రేణుక, కుల పెద్దలు దయాకర్, సోమయ్య, శేఖర్, యాదవ్‌రెడ్డి, ఉప్పల్‌రెడ్డి, పెద్దాపురం పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామదేవతల ఉత్సవాలు

రఘునాథపల్లి : మండల కేంద్రంలో ఈ నెల 11 వరకు నిర్వహించనున్న గ్రామదేవతల ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం సర్పంచ్ పోకల శివకుమార్ ఆధ్వర్యంలో శ్రీ విజయదుర్గాదేవి, ఎల్లమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ దేవతామూర్తులకు మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నీళ్ల బిందెలతో వచ్చి అభిషేకం చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజలు జరిగాయి. సర్పంచ్ శివకుమార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. విద్యుత్ తోరణాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాద రాములు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



జర్నలిస్టులతో డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ

స్టేషన్‌ఘన్‌పూర్: సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ అన్నారు. వరల్డ్ ప్రెస్‌డే సందర్భంగా స్థానిక ఎస్ఎస్‌కే ఆస్పత్రిలో స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారిని బుధవారం శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమయపాలన లేకుండా పనిచేసే సైనికుడు జర్నలిస్టు అని, 1993లో ఐక్య రాజ్యసమితి జర్నలిస్టుల పాత్రను గుర్తించి వరల్డ్ ప్రెస్‌డేగా ప్రకటించిందన్నారు. ప్రజాసమస్యల్ని ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తారన్నారు. కాంగ్రెస్ నుంచి తనకు సరైన అవకాశం వస్తే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేతి జయపాల్‌రెడ్డి, నాగబండి సంతోష్, చింత ఏసుదాను, జర్నలిస్టులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీఈ లక్ష్మీనారాయణరెడ్డి

లింగాలఘణపురం: రైతులు, విద్యుత్ వినియోగదారులు వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఈ లక్ష్మీనారాయణరెడ్డి సూచించారు. విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో ఆయన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీఈ బాలగంగాధర్, ఏఈలు శంకర్, సుధాకర్, రాజవర్ధన్‌రెడ్డి, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం నిల్వలు లేకుండా చూస్తాం



రైతులతో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్

చిల్పూరు: కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చాక అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నందున కాంటాలు వేసి వారం రోజుల్లో ధాన్యం నిలువలు లేకుండా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటామని స్టేషన్‌ఘన్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం వైస్‌చైర్మన్ చిర్ర నాగరాజుతో కలిసి పరిశీలించారు. మండలంలోని పల్లగుట్ట కొనుగోలు కేంద్రంలో మాట్లాడుతూ రైతులు ధాన్యం విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సమావేశంలో సీఈఓ ముగ్దుంఅలీ, మార్కెట్ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, కుంచాల సంపత్‌రాజు, పిట్టల రవి, బోనేటి రాజిరెడ్డి, బండి తిరుపతి, మట్ట రాజిరెడ్డి, కన్నెబోయిన రాజేష్ పాల్గొన్నారు.

తక్షణమే క్రమబద్ధీకరించాలి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ తక్షణం చేపట్టి ఆదుకోవాలని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు అన్నారు. కార్యదర్శులు చేపడుతున్న దీక్షలు బుధవారం నాటికి 6 వరోజు చేరుకున్నాయి. సమస్యలు పరిష్కరించే వరకు దీక్షలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు. దీక్షకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు సంఘీభావం తెలిపారు. కార్యక్రమాల్లో జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పాలకుర్తి : వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు



చిల్పూరులో..



స్టేషన్‌ఘన్‌పూర్ : మాట్లాడుతున్న వెంకటస్వామి



దేవరుప్పలలో..



జనగామ రూరల్ : ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కార్యదర్శులు



బచ్చన్నపేట : సమ్మె చేస్తున్న కార్యదర్శులు



తరిగొప్పుల : సంఘీభావం తెలుపుతున్న సర్పంచులు

హమాలీలకు టీషర్ట్‌ల పంపిణీ



టీషర్ట్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీలత

కొడకండ్ల : మండలంలోని నర్సింగాపురం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న హమాలీలకు సర్పంచ్ దండెంపల్లి శ్రీలత బుధవారం టీషర్ట్‌లు పంపిణీ చేశారు. అకాల వర్షాలు రైతులను ఇబ్బందులకు గురిచేశాయని, ప్రభుత్వం అండగా ఉండి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించి రైతు పక్షపాతిగా నిలిచాడన్నారు. రైతులు ఆధైర్యపడొద్దని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, లింగయ్య, మనోహర్ స్వామి, వీరన్న, భిక్షపతి, అనీల్‌కుమార్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు చేయించుకోవాలి



కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి

పెద్దవంగర : గ్రామంలో కంటి సమస్యలు ఉన్న వారు తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి కోరారు. మండలంలోని బావోజీ తండాలోని జీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తండా వాసులు కంటి పరీక్షలు చేయించుకొని మందులు పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, వైద్యాధికారి అనిల్, నరేష్, ఆనంద్, సిబ్బంది, పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయానికి తాళం



సమ్మెకు మద్దతుగా జీపీ ఆఫీస్‌కు తాళం వేసిన సర్పంచ్ యాదగిరి

రఘునాథపల్లి: రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు మద్దతుగా మండలంలోని రామరాయని బంగ్లా సర్పంచ్ బక్క యాదగిరి బుధవారం జీపీ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. ఆరు రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడంపై పలు గ్రామాల సర్పంచ్‌లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పలు సేవలు నిలిచిపోవడంతో సర్పంచ్ యాదగిరి పంచాయతీ కార్యాలయానికి తాళం వేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జనగామ :
9951602871
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి.సత్యం (S.R) : 8008671692 (పాలకుర్తి)
యం.డి. ఖలీల్ (S.R) : 8179719313 (జనగామ)
జి. రవియాదవ్ (A.C.O) : 9032782191